# జీవితంలో ఒక రాత్రి

కృష్ణ



ఆఫీసునుంచి కొంచెం ఆలస్యంగా వచ్చిన సీత సరాసరి డాబామీదికి వెళ్ళింది. చీర మార్చుకోలేదు. ముఖమైనా కడుక్కోలేదు.

కట్టలుతెగిన ప్రవాహంలా పొంగి పొరలి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. చీర కొంగుతో ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడవసాగింది.

సీత రావడం, ఎకాయెకి డాబామీదికి వెళ్ళడం చూచింది, మొక్కలకు నీళ్ళు పోస్తున్న తల్లి. ఎందుకో అనుకొని, యేమీ మాట్లాడలేదు. అన్ని మొక్కలకు నీళ్ళు పోసి, స్నానంచేసి, వంటింట్లోకి వెడుతూ

'పెద్దమ్మాయ్' అని పిలిచింది. జవాబు రాలేదు.

'పెద్దమ్మాయ్.'

ఈసారి పిలుపులో అసహనం తొంగి చూచింది.

చిన్నమ్మాయి విమల బదులు చెప్పింది. 'ఇవాళెందుకో అక్కయ్య ఇంకా రాలేదమ్మా.'

'రాక పోవడమేమిటే, డాబా మీద వుంటేను.'

పైకి వెళ్ళిన విమల రెండు నిమిషాలయినా కిందికి రాలేదు.

'నువ్వూ అక్కడే కూలబడ్డావుటే.' పైకి గంభీరంగా అంది కాని, ఆమె కెందుకో సందేహం కలిగింది. పైకి వెళ్ళి స్వయంగా కారణం తెలుసుకుందామని, మూడుమెట్లు ఎక్కింది. విమల ఎదురుగా వస్తోంది. 'అక్కయ్య ఎందుకో యేడుస్తోంది.' అని చెప్పింది, కళ్ళనీళ్ళు గుక్కుకుంటూ.

జరగకూడని దేదో జరిగి వుంటుంది. అందుకే ఏడుస్తోంది—అనుకుంది తల్లి. ఎలాగో మనస్సుని చిక్కబట్టుకుని, గబగబా మెట్లెక్కింది.

పెద్దమ్మాయిని చూచీ చూడడంతోనే ఆమె ఉలిక్కిపడింది.

శోకదేవతలా ఉంది సీత. తల్లి దగ్గరికి రావడంతో, దుఃఖం మరీ ఎక్కువయింది.

'ఏం జరిగిందే తల్లీ? వచ్చినప్పట్నుంచి ఇలా యేడుస్తూ కూచున్నావుటే ...' ఏదో తెలియని భయంతో ఆమె గుండె కొట్టుకుంది. మళ్ళీ అడిగింది. 'ఏం జరిగిందో చెప్పవే?'

సీత మెల్లగా తల పైకెత్తింది. కళ్ళు

జ్యోతుల్లా ఉన్నాయి. ముఖం ఉబ్బరించి వుంది.

'పొయ్యిమీద అన్నంవడేసి వచ్చాగాని, వెళ్ళిపోతాడు. అయినా నీకిక్కడేం పనే' అంటూ అక్కడినుంచి చిన్నమ్మాయిని పంపించివేసింది తల్లి.

ఆమెకు ఆదుర్దా ఎక్కువయింది. ఓర్పు నశించింది. కుండ బద్దలుకొట్టినట్టుగా అడిగింది. 'చెప్పవే అమ్మా, ఏం జరగ లేదు గదా ?'

ఈ ప్రశ్న కటువుగా వినిపించింది సీతకు. కన్న కూతుర్ని తల్లి అడగవలసిన ప్రశ్న కాదనుకుంది. 'నామీద నీకు సందేహమా అమ్మా?' ఉండగలేక అడిగింది యీ మాట.

తొలగి పోయింది. మనస్సు కుదుటబడింది. మళ్ళి మామూలు తల్లి అయింది.

'అయితే ఎందుకే యిలా యేడుస్తున్నావ్?'

'ఆయన కసిరించారమ్మా...'

'ఎప్పుడు?' ఆదుర్దాగా అడిగింది.

'ఆఫీసు నుంచి వస్తుంటే దార్లో...'

'అబ్బా...నన్ను చంపకు. అడిగిందానికి అవును, కాదు అని చెప్పరాదూ ?'

'అలాంటిదేం జరగలేదమ్మా.'

పోయిన ప్రాణం వచ్చినట్లనిపించింది తల్లికి. గూడు కట్టుకున్న సందేహం కాస్త

'కొంపదీసి, మళ్ళి రమ్మన్లేదుగదా... ఏం ఏహం పెట్టుకుని వచ్చాడట యీ వూరికి.' అని ఆరంభించి 'యింతకూ నీ రాత యిలా వుంది. లేకపోతే దొరక్క దొరక్క మనకీ ముష్టి సంబంధమే దొర కాలి.' అని ముగించింది.

సీత రోజూ వినే మాటలే యివి. అయితే పట్టించుకునేది కాదు. కాని యివాళెందుకో తల్లిని ఒక సంగతి అడ గాలనుకుంది. ధైర్యం చేసింది.

'అమ్మా, ఒకటడుగుతాను. కోప్పడవు గదా!'

'పిచ్చి తల్లి! నీఖర్మ యిలా కాలిందే అని యెంతగా కుమిలిపోతున్నానో నీకేం తెలుసు. నిన్ను చూసి యేడవనా? లేకపోతే నీనాన్న మొండితనం చూసి యేడవనా? ఈ యింట్లో నామాట వినేదెవరమ్మా...'

తల్లి కళ్ళల్లో నీళ్ళు తిరగడం చూసి సీత బాధపడింది. ఆమె విసుక్కునేటప్పుడూ, పని తొందరలో కేకలువేసేటప్పుడూ సీత అనుకునేది.

'అమ్మకు ఓర్పు తక్కువ. మహాతొందర మనిషి' కాని తల్లిని పరీక్షగా చూసేకొద్దీ తన అభిప్రాయాన్ని మార్చుకోవాలనిపించింది సీతకు.

'అమ్మా, యేడవకు.'

'ఏడవక యింకచేసేదేముంది. అరోజు పెత్తి నోరూ బాదుకున్నా, యీ ముష్టి సంబంధంవద్దండీ అని. ఆయన నామాట వింటేనా? ఆడవాళ్ళెప్పుడూ అపశకునాలే పలుకుతారంటూ నామీద విరుచుకు పడ్డారు, నలుగుర్లోను...'

'ఇప్పుడదంతా యెందుకులే అమ్మా'



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
చికిత్సను పొందుడి
-శస్త్రచికిత్స
అవసరముండదు!

DOL-327 TEL



## చేతి గడియారం
రు 6/-లకు మాత్రమే



5 జ్యూయల్సుగల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటితో రు. 6/-లకే మా చెయిన్ పద్ధతి స్కీముద్వారా పొందండి. పోస్టేజి రు 1.15 అదనం.

షరా : మా హైనియాన్ సెంట్ వ్యాపారాభివృద్ధిక్లియాస్కీము ప్రవేశపెట్టబడింది. ఇష్టంటేవివారికిడబ్బు వాపసు చేయబడును.

SWISS WATCH TRADING Co
P.B. 87 (APT) Jullundur City



3 నెలలు ఉచిత బహుమతి



స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ సిల్కు చీరలు క్రొత్తరకం డిజైన్లగల నమూనాలతోను రంగులతోను యిష్టమైనవి. పెద్ద సైజులో మాత్రమే లభించును. 1 డజన్ (-చీరలు. 11 లు; 2 కి రు. 20 లు; 3 కి రు. 28 లు; 4 కి రు. 36/- రెండు లేక అంతకు పైగా చీరలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిలు ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (APW-22)
P. B. 1408. Delhi-6.


# జీవితంలో ఒక రాత్రి

'ఆంత తేలిగ్గా యేలా మరిచిపోను... ఇంకా యిరవైయేళ్ళన్నా నిండలేదు నీకు ...ఎలా గడుస్తుందే నీ జీవితం...'

సీత తల వంచుకుంది.

'మే మున్నంతకాలం నీకు లోటు రాదనుకో. ఆతర్వాత...తర్వాత...'

తల్లి సీతను కౌగిలించుకుని యేడ్చింది. అవును. అమ్మ అన్నట్టు తన జీవితం ఎలా గడుస్తుంది? తనది ఒంటరిబత్తుకయి పోయింది. ఏమీ తోచలేదు. సీతకు తల్లి మాటల్ని మననం చేసుకోసాగింది.

'చూడమ్మా. నువ్వేమి ఆ దిగులు పెట్టుకోకు. నే మున్నానుగా.' అంతదుఃఖాన్ని ఎలాగో దిగమింగి ధైర్యం చెప్పింది తల్లి. ఒక్కక్షణం ఆగి 'అది సరే, యిందాకట్నుంచీ నువ్వు ఎందుకేడుస్తున్నట్టు?' అని అడిగింది.

'రామాలయం దగ్గర ఆయన కనిపించారు...'

'నడిబజార్లో నోటికొచ్చినట్టు యేమన్నా మాట్లాడాడా యేమిటి?'

'నన్ను చూసికూడా చూడనట్టు నటించారు.'

'అందుకే నువ్వు యింత యిదయిపోయి యేడుస్తున్నావ్?'

'అందుక్కాదమ్మా...ఆయన వెనకాల యెవరో ఒక అమ్మాయివుంది. ఇద్దరూ గుళ్ళోకి వెళ్ళారు.'

'ఆఁ' అంటూ కుప్పలా కూలిపోయింది, అంతవరకూ గంభీరంగా వున్న తల్లి.

ఈ విషయం అమ్మకు ఎందుకుచెప్పానా అని బాధపడింది సీత.

'అంతపని చేశాట్రా అట్రామ్మడు... అంతా కలిసి నీ గొంతు కోశావమ్మా.'

'ఏమిటమ్మా, నువ్వంటున్నది?'

'మొన్న వెంకాయమ్మగారు సందేహంగా చెబితే, ఏమో అనుకున్నా ... నిజమే నన్న మాట...'

'ఏమిటమ్మా అది?'

'నా నోటితో ఎలా చెప్పను? ... వాడు ... రెండోపెళ్ళి...' అంటూ ఆమె లేచింది. ఆమెకు ఒళ్ళంతా తేళ్ళూ జెర్రులూ పాకినట్లనిపించింది. ముళ్ళమీద మంచుపట్టు తోచింది. కాళ్ళకింద నేల కదులుతున్నట్టు కనిపించింది. మెట్లు దిగి, గేటు దాటి, వక్కవీధిలోకి దారి తీసింది.

'అమ్మా, అమ్మా' అంటూ కేకలు వేస్తూ సీత కిందికివచ్చింది.

దిక్కుమొహం వేసుకుని కూర్చున్నవిమల ఆ మాం తం లేచి, అక్కయ్యదగ్గరికి వెళ్ళింది యేడుస్తూ. ఆ యేడుపులో జాలీ, బాధా క్షీరోదకాలవలె, వదుగు పేకలవలె కలిసిపోయినాయి.

సీతకూ దుఃఖం వచ్చింది, చెల్లెల్ని చూడగానే, కాని నిగ్రహించుకుంది. చెల్లెల్ని ఓదార్చింది. ఆమె తలను నిమురుతూ, గులాబిమొక్కల వైపు చూడసాగింది. రెండు మొక్కలవి. చిన్నమొక్క బాగా పూస్తుంది. అదంటే అమ్మకు చాలా యిష్టం. దానికి బోలెడు నీళ్ళు పోస్తుంది. పెద్దమొక్క ఎందుకో పూయదు. కనుక అదంటే చిన్నచూపు.

ఆ మొక్కల్ని చూస్తున్నంత సేపూ సీత అనుకుంది. 'నా చెల్లెలి జీవితం ఆ చిన్న గులాబిమొక్కలా అందంగా వుండాలి; కల కల లాడుతూ వుండాలి.'

'అక్కయ్యా, ఎందుకే యేడుస్తున్నావ్ నువ్వు?' విమల అడిగింది, జాలిగా చూస్తూ.

అతి కష్టంమీద చిరునవ్వు నవ్వి 'ఇందాక నువ్వెందుకు యేడ్చావు, చెప్పు' అంది సీత.

'నిన్ను చూసేసరికి ఎందుకో యేడుపొచ్చింది.'

సీత మౌనం వహించింది.

గేటు చప్పుడయింది. ఆదుర్దాగా గేటు వైపు చూసింది సీత,

రిక్షాదిగి నాన్న లోపలికి వస్తున్నాడు. ఆయన వెనకాల ఎవరో ఒకాయన ఉన్నారు.

'దయచేయండి కుటుంబయ్యగారు.'

నాన్నమాట చాలా నీరసంగా ఉంది. ఉత్సాహంలేదు.

అంతా అయోమయంగా కనిపించింది సీతకు ఏదో విపరీతమైనభయం ఆమెని ఆవహించింది. గుండె దడదడ కొట్టుకోవడం మొదలుపెట్టింది. ఇక అక్కడ వుండలేక గదిలోకి వెళ్ళిపోయింది.

ఉన్నట్టుండి అక్కయ్యా అమ్మా నాన్నా విచారంగా కనిపించడం చూచి

విమల భయపడింది. 'ఈ యింటికేదో శని చుట్టుకుంది.' అని అమ్మ అప్పుడప్పుడు అనేమాటలు గుర్తుకి వచ్చాయి, నిజంగానే శని చుట్టుకుంది కాబోలు—అనుకుంది. అంతకు తప్ప ఆమెకు అసలుసంగతి అంతు పట్టలేదు,

వాకిట్లో అడుగు పెడుతూనే నాన్న 'విమలా, అమ్మను పిలు.' అన్నాడు.

'ఎక్కడికో వెళ్ళింది నాన్నా.'

'ఎందుకు ?'

'ఏమో.'

ఇంతలో కుటుంబయ్యగారు తల ఆడిస్తూ.

'ఏమిటోనండి, కలికాలం' అన్నాడు.

'ఏం ద్రోహంచేశాను చెప్పండి వాళ్ళకు? అడిగినంతకట్నం యిచ్చా. అనుకున్న ప్రకారం వాళ్ళ అచ్చటా ముచ్చటా అన్నీ తీర్చాను. ఇదంతా నా పొరపాటు మించిందే అనుకోండి...'

'మీరు చెప్పారిటండీ, నాకు తెలీదు.'

'ఒకసారి పండక్కని అల్లుడొస్తే, ఎక్కడ లోపం జరుగుతుందో అని రెండు వందల రూపాయలుపెట్టి మాటుకుట్టించా. వెళ్ళేటప్పుడు ఫస్టుక్లాసు టికెట్టు కొనియిచ్చా. ఇదంతా నాదగ్గర డబ్బుండే చేశానుటండి...ఏదో తమ లాంటివాళ్ళు, అప్పుగానే అనుకోండి; సమయానికి ఆదుకునే వాళ్ళు. అమ్మాయి సుఖ పడుతుందిగదా, సంతోషిస్తుందిగదా అని యివన్నీ చేశానుగానీండి, యిలా గొంతు కోస్తారనీ, అన్యాయం చేస్తారనీ కల్లో కూడా అనుకోలేదు...' అన్నాడు నాన్న.

విమల గదిలోకి వెళ్ళింది.

మంచంమీద పడుకుని ఏడుస్తున్న అక్కయ్యని చూచి బావురుమంది.

'అక్కయ్యా, ఏం జరిగిందో చెప్పవూ?' చెప్పమని శతవిధాల బతిమాలింది.

చెల్లెలి బుగ్గలమీద చారికలు కట్టిన కన్నీటిని చీరకొంగుతో తుడుస్తూ 'మీ బావ రెండో పెళ్ళి చేసుకున్నారుట' అంది.

వెంటనే అడిగింది విమల. 'అయితే మవ్వు?'

'నేను మనింట్లోనే వుంటానమ్మా'

'బావ దగ్గరికి ఎప్పుడూ వెళ్ళవా యింక?'

'లేదు.' అంటూ గోడకు తగిలించిన తన పెళ్ళినాటి ఫోటోవంక చూపు నిలిపింది సీత.

పిచ్చి పిల్లమాదిరి అక్కయ్యవిమాస్తూ అక్కడే కూర్చుంది విమల.

పెళ్ళినాడు తాను పొందిన ఆనందం కంటె, తండ్రిపడ్డ యమయాతన రంపపు కోత పెట్టింది సీత మనస్సుని. కట్నం తాలూకు ఏడుకేలకు నాలుగువేలే చేతికి వచ్చాయి. తెల్లవారితే పెళ్ళి. వచ్చిన చుట్టపక్కాలతో ఇల్లు పందడిగా వుంది. పెళ్ళిపనులు చురుగ్గా సాగిపోతున్నాయి. పెండ్లిపందిరి చూడముచ్చట గొలుపు





దర్బార్ బాంది (కుంకుం) & కాజల్. తయారు చేయువారు
రాంబీర్ కంపెనీ, బొంబాయి-4 (ఇండియా)




తోంది. ఒకవైపు పిండివంటల సువాసనలు మరోవైపు బంధువుల సరస సల్లాపాలు. కాని నాన్న ... నాన్నముఖంలో సంతోషం లేదు. ఏదో తప్పుచేసినవాడిలా కనిపించాడు ఎవరైనా వచ్చి పలకరిస్తే, తెచ్చిపెట్టు కున్న సంతోషంతో ఆఁ, ఊఁ అనేవాడు. అంతే. డబ్బుకోసం తండ్రి పడుతున్న యాతన చూచి జాలిపడింది సీత. బాధ పడింది సీత. అంతకంటె తాను ఏం చేస్తుందని ?

అతర్వాత, పెళ్ళికి వచ్చిన బంధువులతో ఒకరితో నాన్న అన్నమాటలు గుర్తుకి వచ్చాయి. 'మీ అమ్మాయే అనుకోండి. మీ ఉపకారం నే నెన్నటికీ మరిచిపోను. వెల తక్కువుండే. ఎలాగైనా సరే, మీ మూడు నెలలా మీకు వడ్డీతోసహా యిచ్చేస్తాను. కట్నం పూర్తిగా యివ్వకపోతే, పెళ్ళి పందిట్లోనే వాళ్ళు యాగీ చేస్తారు. వాళ్ళటువంటి మనుషులు ... అమ్మాయి కంట తడిపెట్టుకుంటుంది. దానికి మహా అభిమానం...'

నాన్న యింత మొరపెట్టుకున్నా, ఆ బంధువుయేమీ మాట్లాడలేదు అప్పుడు నాన్న ఆయనకాళ్ళు పుచ్చుకుని మళ్ళీ మొర పెట్టుకున్నాడు. పెళ్ళినాడు భోజనాల ముందర, ఏదో ఒకవంక చెప్పి, మగ పెళ్ళివారు ఎంత గొడవచేశారని...తిన్నంత పారేశారు — కూరలు, లడ్లు, అన్నం... బడిపంతులుగా జీవితం సాగిస్తూ, చీమలా కూడబెట్టుకున్న డబ్బు అవిధంగా మట్టి పాలు కావడం చూచి నాన్నమనస్సు ఎంత క్షోభ పడిందని...పాపం...

# జీవితంలో ఒక రాత్రి

'అమ్మాయి గొంతు కోశానే' అంటూ నాన్న యేడవడం వినిపించింది, యింతలో.

సీత, విమల హాల్లోకి వచ్చారు.

అమ్మ అప్పుడే వచ్చినట్టుంది. ఆమె ముఖంలో నెత్తుటిచుక్క లేదు.

నాన్న యేడుపు చూడలేక పోయింది సీత. దగ్గరికివెళ్ళి 'ఊరుకో నాన్నా' అంది.

'మొదటినుంచీ ఈ సంబంధం వద్దని మీ అమ్మ మొత్తుకుంటూనే వుంది. నేనే మాట వినకుండా, నీకు అన్యాయం చేశానమ్మా...కాని యింత అఘాయిత్యం చేస్తారని నే ననుకోలేదు...'

తల వంచుకుని అమ్మ లోలోపల కుమిలి పోతోంది.

సీతవైపే చూస్తున్న కుటుంబయ్య గారు 'బంగారంలాంటి పిల్ల. పాడుబుద్ధి కాకపోతే ...' అన్నాడు, కళ్ళు తుడుచు కుంటూ.

'మా నాన్నగారు క్షయతో పోయారట. అప్పుడు నేను రెండేళ్ళ పిల్లవాణ్ణి ... అందుకని నా పిల్లను విడిచిపెట్టాలిటండీ ...ఇది సబబేనా ?' అన్నాడు నాన్న ఆవేశంతో.

'అదే పాడుబుద్ధంటేను. ఏదో ఒకవంక చెప్పాలిగదండీ మరి.'

'నాకు క్షయలేదు. నా భార్యకు లేదు మా అమ్మాయిలకు లేదు.'

'పోనీ, చదువుకున్నాడుగదా, మీ అల్లుడి గారికైనా బుద్ధి వుండద్దుటండీ.' అన్నాడు కుటుంబయ్య.

'అల్లుడు ... ఏం చదువుకుంటే యేం లాభం ? తండ్రియెంత చెబితే అంత. ఆయనా! తలలు మార్చేరకం. ఇవాళ మా స్కూలుకివచ్చి నాతో అంటాడుగదండీ — అబ్బాయికి మీ అమ్మాయి నచ్చలేదు! కనక మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. మీ అమ్మాయి విషయమంటారా! అది మీ యిష్టం — ఇదేనా అరవైయేళ్ళ పెద్దమనిషి చెప్పవల సిన మాటలు...'

'అమ్మాయి నచ్చలేదా ?' అంది అంత వరకూ మౌనంగావున్న తల్లి, ముక్కుమీద వేలువేసుకుని.

'నచ్చలేదుట, ఆ నాలిముచ్చుకి.'

రెండు నిమిషాలు ఎవ్వరూ మాట్లాడ లేదు.

గోడమీది గడియారం తొమ్మిది కొట్టింది.

'ఊఁ' అని నిట్టూర్పు విడిచి కుటుంబయ్య లేచాడు.

'అమ్మాయిని చూశావుగా' అంటూ నాన్నకూడా లేచాడు.

'విక్షేవంలాంటి పిల్ల.' అన్నాడు కుటుంబయ్య.

'వాళ్ళతో చెప్పిచూడండి. ఎన్నటికీ మీ మేలు మరిచిపోను.'

'నాచేతనైనంత చెప్పిచూస్తాను. తర్వాత దైవసంకల్పం.'

కుటుంబయ్యగారిని పంపించి నాన్న లోపలికి వచ్చాడు.

'ఏమిటండీ మళ్ళీను' అమ్మ అడిగింది.

'ఇది ఆఖరి ప్రయత్నం.'

'అమ్మాయినికూడా ఏలుకోమనా?'

'అవును.'


'ఇంత రాద్ధాంతం జరిగిన తర్వాత మళ్ళీ అమ్మాయిని వాళ్ళయింటికి పంపిస్తా మంటారా?'

'లేక చేసేదేముంది? దాని జీవితం ఎలా గడుస్తుంది? ఎవరు దానికి తోడూ నీడా?'

'అందుకని నచ్చలేదనీ, టి. బి. అనీ వంకపెట్టిన ఆ నాలిముచ్చుల యింటికి నా అమ్మాయిని పంపించనా ? నాకన్నా పిచ్చుండదూ ?'

'ఏం చేస్తాం చెప్పు ! ఆడపిల్లనిచ్చు కున్నాళ్ళం; మనమైనా సద్దుకోలేకపోతే యెలా?'

'ఇలా అనుకుని అనుకునే, చివరికిలా



అయింది. మీ మేనత్తదొసరి యింతదూరం తెచ్చింది. లేకపోతే వాళ్లా కొడుకూతలు కూస్తారా? మీ రెలా వింటూ కూచున్నా రండీ?'

ఆయన యేమీ మాట్లాడలేదు.

ఏదో గుర్తుకి వచ్చినదానిలా, మళ్లీ ఆమె ప్రారంభించింది.

'ఒకవేళ వాళ్ళు యేలుకుంటామన్నాసరే, అమ్మాయినిమాత్రం ఆ కొంపకు పంపించడం జరగదు. బంగారంలాంటి పిల్లకు వంకలుపెడతారా? ఆడపిల్ల నిచ్చుకున్న వాళ్ళమయితేమాత్రం, చీము నెత్తుర్లు మనకూ లేవూ?'

'సరే, యిప్పుడేమంటావు నువ్వు?'

'మా మేనత్తకూతురు మళ్లీ పెళ్లి చేసుకుంది. ఆ సుబ్బమ్మగారి మూడో అమ్మాయి మళ్లీ పెళ్లి చేసుకుని, యిద్దరు పిల్లల తల్లయింది. అలాగే...'

'ఏవిటలాగే...' అన్నాడు కళ్ళెర్ర జేస్తూ.

అమ్మ యేమీ జంకలేదు. 'మన అమ్మాయి క్కూడా పెళ్లిచేద్దాం. అది యే పాపమూ యెరగదు.' అంది.

ఎన్నడూ తనమాట కెదురు చెప్పని భార్య యిలా అనడంతో ఆయన నిర్ఘాంత పోయాడు; హతాశుడయ్యాడు.

'అమ్మా, నీకేమన్నా మతిపోయిందా?' అరిగింది సీత.

'అవును. నలుగురితోపాటు మనమూను. వాళ్ళ కెవ్వరికీ లేని తప్పు మనకుమాత్రం వచ్చిందాయేవిటి ?'

'నాకు మళ్లీపెళ్లా — జ రి గిం ది చాలదూ ?'

'ఏ పాపమూ యెరగని నువ్వు బతికి వున్నాళ్ళా ఉసూరుమంటూ కూచుంటే, చూస్తూ వూరుకోమంటావుటే నన్ను ?'

ముందు వెనకలు చూడకుండా భార్య తెగించి మాట్లాడుతున్నందుకు, ఆయన లోలోపల విసుక్కున్నాడు. కాని పైకి యేమీ మాట్లాడలేదు,

సీత ఖచ్చితంగా చెప్పింది. 'నువ్వేమన్నా సరే; నేను మాత్రం చేసుకోను.'

అమ్మ యేదో చెప్పబోయింది.

'నేనేం ఆటవస్తువుని కాను, మీరు చెప్పిందానికల్లా ఆడడానికి. పైగా సంఘాన్నెదిరించే ధైర్యం నాకులేదు. మంచో చెడో అయిపోయింది. అంతా నా ఖర్మ...' అంటూ సీత గదిలోకి వెళ్లిపోయింది.

ఆ రాత్రి ఎవ్వరూ అన్నం తినలేదు. తినాలనీ అనిపించలేదు.

నిద్రపోవాలని ప్రయత్నించింది సీత. కాని కునుకు పడితే ఒట్టు !

టైము రెండయింది. గులాబి మొక్కల దగ్గరికి వచ్చింది, ఏమీతోచని సీత. అప్రయత్నంగా ఆమె చూపు పెద్ద మొక్క మీదపడింది. వెర్రిగా చూస్తూ కూర్చుంది. ఇంతలో అడుగుల సవ్వడి వినిపించింది. వెనక్కి తిరిగి చూసింది...నాన్న...

'ఏం నాన్నా!' అంది సీత.

'నువు చెప్పినట్టు సంఘాన్నెదిరించే ధైర్యం నాకూలేదు...కాని...ఎలా గడుస్తుంది నీ జీవితం? అమ్మధోరణే చూపే అలా వుంది...' ●



ప్రపంచ జంతు ప్రదర్శనశాలలో ప్రప్రథమంగా గోరిల్లా కవలలు జన్మించిన ఖ్యాతి ఇటీవల ఫ్రాంక్‌ఫర్ట్ జంతుప్రదర్శన శాలకు దక్కింది. ఈ విశేషాన్ని పురస్కరించుకొని గోరిల్లా కవలలకు నామకరణోత్సవం చేయటానికి పారిస్ నగరానికి చెందిన ప్రసిద్ధ జర్మన్ కవలలు అలైస్, ఎలెన్ కెజ్లర్‌లు ఆహ్వానించబడారు. అంతకూ గోరిల్లా కవలలపేర్లు జర్మన్ సంగీత సోదరీమణుల పేర్లే, 'ఎలైన్' 'అలైన్'.

[యు. పి. యస్—డాక్.]